'నమస్తే' ఎఫెక్ట్

ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలి

చీమలపేటలో మెడికల్ రిపోర్టులు పరిశీలిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో ప్రమోద్‌కుమార్

- డీఎంహెచ్‌వో ప్రమోద్‌కుమార్
- ప్రజలు ఆందోళన చెందవద్దు
- గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తాం

జూలపల్లి, ఏప్రిల్ 18 : ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్‌కుమార్ తెలిపారు. మండలంలోని చీమలపేట గ్రామాన్ని డీఎంఅండ్‌హెచ్‌వో గురువారం సందర్శించారు. జ్వరాలు అదుపు చేయడానికి గ్రామాల్లో ఎప్పటికప్పుడూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. నమస్తే తెలంగాణ దిన పత్రిక లో గురువారం 'కలవరపెడుతున్న కామెర్లు' శీర్షికన ప్రచురితమైన కథనానికి డీఎంహెచ్‌వో స్పందించారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఇటీవల డెంగీ సోకి కోలుకున్న ఏగుర్ల గట్టయ్య, ఏగుర్ల రాజును పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మెడికల్ రిపోర్టులు పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి పారిశుధ్య పనులు పరిశీలించారు. పచ్చకామెర్ల లక్షణాలు కనపడితే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చిన్న పిల్లలను ఐస్ క్రీములు, శీతల పానీయాలు, స్ట్రీట్ ఫుడ్‌కు దూరంగా ఉంచాలని సూచించారు. పచ్చకామెర్ల వ్యాధిపై ఆందోళన చెందవద్దన్నారు. వ్యాధుల నిర్మూలనలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వైద్య శిబిరం లో గ్రామస్తులను నుంచి రక్త నమూనాలు సేకరించారు. ఎంపీవో కిరణ్, మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి, సీహెచ్‌వో కరీ మొద్దీన్, కార్యదర్శి సంధ్యారాణి, ఏఎన్ ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కొప్పుల ఈశ్వర్ నామినేషన్‌కు తరలి రావాలి

ధర్మారం,ఏప్రిల్18: పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం నామినేషన్ వేయనున్నారని, మండలం నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలి వచ్చి మద్దతు తెలుపాలని నంది మేడారం పీఏసీఎస్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి కోరారు. ధర్మారంలో గురువారం ఆయన మాట్లాడారు. ఉదయం 10 గంటలకు ఈశ్వర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తారని తెలిపారు. అనంతరం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఏరియాలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్డు షో, ఎన్నికల ప్రచారం ఉంటుందని వివరించారు. మండలం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పెద్దపల్లికి తరలి వెళ్లనున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల్లో వాహనాలను సమకూర్చినట్లు వివరించారు.

సమాజ్‌వాది పార్టీకి పలువురి రాజీనామా

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్ 18: సమాజ్‌వాది పార్టీకి రాజీనామా చేసినట్లు గొర్రె కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మారం తిరుపతియాదవ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో గురువారం ఆయన మాట్లాడారు. మాట్లాడారు. సమాజ్ వాది పార్టీకి తెలంగాణలో మనుగడ కష్టంగా మారిందన్నారు. తనతో పాటు సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు సదానందం, జూలపల్లి మండల అధ్యక్షుడు వెంకటరమణ, ఎలిగేడు మండల అధ్యక్షుడు తంగేళ్ళ శ్రీనివాస్, కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షుడు తాతా రాజు, ఓదెల మండల అధ్యక్షుడు ఐలయ్య రాజీనామా చేశారని తెలిపారు. రాజీనామా లేఖను సమాజ్ వాది పార్టీ జాతీయ అధ్యక్షుడు అఖిలేశ్‌యాదవ్‌కు పంపించినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఏ రాజకీయ పార్టీలోకి వెళ్లేది మీడియా ద్వారా ప్రకటిస్తామని తెలిపారు. ఇక్కడ నాయకులు సదానందం, శ్రీనివాస్, ఐలయ్య ఉన్నారు.

ఇంకుడు గుంతలు నిర్మించాలి

జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పనులు ప్రారంభిస్తున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, ఏప్రిల్18: భూగర్భ జలాలను పెంపొందించడం అందరి బాధ్యత అని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అన్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీతో కలిసి ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు కలెక్టర్ గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాబోయే వర్షాకాలంలో కురిసే ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసి పట్టుకుని భూ గర్భ జలాలను పెంపొందించుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో 19 చోట్ల ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టామని తెలిపారు. వచ్చే వర్షాకాలం నాటికి ఇంకుడు గుంతల పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్డీవో ఆర్ రవీందర్, డీపీవో ఆశాలత, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి రూరల్. ఏప్రిల్ 18 : 2024-25 విద్యాసంవత్సరంలో రెప్యూటెడ్ (కార్పొరేట్) జూనియర్ కళాశాలల స్కీం కోసం జూనియర్ కళాశాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎం నాగైలేశ్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా, రెప్యూటెడ్ జూనియర్ కళాశాలల స్కీం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, డిసెబుల్డ్, మైనార్టీ విద్యార్థినీ విద్యార్థులకు ప్రవేశం కల్పించాల్సి ఉంటుందన్నారు. ఈ మేరకు జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వివరించారు.

21న ఐఎన్‌టీయూసీ మహాసభ

యైటింక్లయిన్ కాలనీ, ఏప్రిల్ 18 : గోదావరిఖని బృందావన్ గార్డెన్‌లో ఈ నెల 21న నిర్వహించనున్న ఐఎన్‌టీయూసీ మహాసభలను జయ ప్రదం చేయాలని యూనియన్ ప్రధాన కార్యదర్శి జనక్ ప్రసాద్ సింగరేణి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. గురువారం ప్రెస్ భవన్‌లో ఆయన మాట్లాడుతూ యూనియన్ జాతీయ అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి అధ్యక్షతన సింగరేణి వ్యాప్తంగా వున్న 11 డివిజన్ల యూనియన్ మహాసభలు జరుగనున్నట్లు తెలిపారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతోపాటు కోల్ బెల్ట్ ప్రాంత ప్రజాప్రతి నిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. కోల్‌బెల్ట్ ప్రాంత ఎంపీ అభ్యర్థుల గెలుపు, ఐఎన్‌టీయూసీ పాత్ర, యూనియన్ బలోపేతం, కార్మికుల సమస్యల పరిష్కారం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో డివిజన్ ఉపాధ్యక్షుడు కొత్త సత్యనారాయణ రెడ్డి, కార్పోరేటర్ శంకర్‌నాయక్, ఎంఎ అక్రమ్, వికాస్ కుమార్, సదానందం, ఎట్టేం కృష్ణ, పోచయ్య, ప్రభాకర్ గౌడ్, నాచగోని దశరథమ్‌గౌడ్, కొంగర రవీందర్, మంద రమేష్, పుట్ట రమేష్, నవీన్ కుమార్, ప్రణయ్ భాస్కర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు తరలి రావాలి

రామగిరి, ఏప్రిల్ 18: ఈనెల 21న గోదావరిఖనిలోని బృందావనం గార్డెన్‌లో ఐఎన్టీయూసీ మహాసభలు ఉంటాయని మండల అధ్యక్షుడు ఉడుత శంకర్ తెలిపారు. ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాసభలకు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు హాజరవుతారని తెలిపారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఆర్జీ-3 ఏరియా నుంచి కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

జిల్లాకు ఎన్నికల వ్యయ పరిశీలకుడు

మాట్లాడున్న ఎన్నికల వ్యయ పరిశీలకుడు సమీర్ నైరంతర్యా

- ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం పరిశీలన

పెద్దపల్లి, ఏప్రిల్18: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో అభ్యర్థుల ఎన్నికల ప్రచార ఖర్చులు పరిశీలించేందుకు ఎన్నికల కమిషన్ కేటాయించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు జిల్లాకు చేరుకున్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల వ్యయ పరిశీలకులుగా సమీర్ నైరంతర్యాను ఎన్నికల వ్యయ పరిశీలకులుగా భారత ఎన్నికల కమిషన్ నియమించింది. కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జే అరుణశ్రీతో ఎన్నికల వ్యయ పరిశీలకులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్, వీడియో సర్వేలెన్స్, వీడియో వ్యూయింగ్ బృందాలు, వాటి పనితీరు తదితర అంశాలను కలెక్టర్ ఎన్నికల పరిశీకులకులకు వివరించారు. అనంతరం సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని ఎన్నికల వ్యయ పరిశీలకులు పరిశీలించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సీ విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను కంట్రోల్ రూమ్ ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ పరిష్కరిస్తున్నామని కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి డాక్టర్ వీ రవీందర్ రెడ్డి వారికి వివరించారు. కార్యక్రమంలో డీసీవో శ్రీమాల, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, జిల్లా ఉపాధి అధికారి వై తిరుపతి రావు, సోషల్ మీడియా ఇన్‌చార్జి నరహరి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల్లో డీఎల్పీవో పర్యటన

అంతర్గాం, ఏప్రిల్ 18: అంతర్గాం మండలంలో గురువారం జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మండలంలోని కుందనపల్లి, అంతర్గాం గ్రామాలను సందర్శనతో తనిఖీలు నిర్వహించిన అధికారి కుందనపల్లి అక్బర్‌నగర్‌లో వాటర్‌ప్లాంటు, వాటర్ ట్యాంకు, పారిశుధ్య పనులను సందర్శించారు. అనంతరం అంతర్గాంలోని ఎస్సీ, బీసీ కాలనీల సందర్శనలో నీటి సరఫరాపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. నీటిని వృధాచేయకూడదని అవగాహన కల్పించారు. నీటి సరఫరా ట్యాంకు, చలివేంద్రం సందర్శనతో నీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని కార్యదర్శికి సూచించారు. ఏదైన సమస్య వస్తే వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇక్కడ ఎంపీవో అబ్దుల్ వాజీద్, తదితరులు ఉన్నారు.

గంజాయి అమ్మకాలపై ఉక్కుపాదం

- నెల వ్యవధిలో 17మంది అరెస్ట్
- మూడు కిలోల గంజాయి స్వాధీనం
- యువత వ్యసనాలకు దూరంగా ఉండండి
- గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రమేశ్

యైటింక్లయిన్ కాలనీ, ఏప్రిల్ 18 : గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం మోపుతున్నామని గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్ అన్నారు. ఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ బీ. రవీందర్‌తో కలిసి గురువారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. గంజాయి సాగు చేస్తున్న రైతుతో పాటు విక్రయిస్తున్న యువకుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరపరిచినట్లు వెల్లడించారు. గడిచిన నెల వ్యధిలో పారిశ్రామిక ప్రాంతంలో గంజాయి విక్రయాల నిరోధానికి ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ నెల వ్యధిలో 17మందిని వివిధ ప్రాంతాల్లో ఆదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం లోకారి గ్రామానికి చెందిన గంజాయి రైతు గోకావో నాగోరావు, పాలకుర్తి మండలం గుంటూరుపల్లి గ్రామానికి చెందిన గొడిసెల శివ ఆలియాస్ రూట్ శివలను అరెస్ట్ చేశామని, వీరి నుంచి రూ. 85వేల విలువైన మూడు కిల్లో గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. గంజాయి విక్రయ ముఠాను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన ఎస్సైలు సనత్‌కుమార్, వెంకటేశ్, సిబ్బంది కృష్ణారెడ్డి, రమేశ్, వెంకటస్వామి, రాంచందర్‌ను అభినందించి బహుమతులు అందజేశారు. కమాన్‌పూర్ ఎస్సై చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ముత్తారంలో లారీల అడ్డగింత

ముత్తారం, ఏప్రిల్ 18: మండల కేంద్రంలో ఇసుక లారీలను గ్రామస్తులు అడ్డుకున్నారు. ముత్తారం, ఓడేడ్ గ్రామాల్లో ఉన్న ఇసుక రీచ్ నిర్వాహకులు రోడ్డుపై నీళ్లు చల్లడం లేదని, దుమ్ము ధూళితో ఇబ్బందులకు గురుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లు చల్లక పోవడంతో తాగే నీళ్లలో, ఆహార పదార్థాలు దుమ్ముమయం అవుతున్నాయని తెలిపారు. పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయని, వాటిని పూడ్చాలని క్వారీ నిర్వాహకులకు తెలిపినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా టీఎస్ఎండీసీ అధికారులు స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

హనుమాన్ దీక్షా పరుల పాదయాత్ర

మంథని, ఏప్రిల్ 18: మహారాష్ట్రకు చెందిన పలువురు హనుమాన్ దీక్షా పరులు ఎర్రటి ఎండను సైతం లెక్క చేయకుండా కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దు, మహారాష్ట్రలోని అంకిసా, అసరెల్లి గ్రామాలకు చెందిన 10 మంది హనుమాన్ దీక్షాపరులు ఈ నెల 16న తమ స్వగ్రామం నుంచి వేములవాడ, కొండగట్టుకు పాదయాత్రను ప్రారంభించారు. రాత్రి సమయాల్లో మార్గ మధ్యలో ఉండే ఆలయాల్లో విశ్రాంతి తీసుకుంటూ ఉదయాన్నే మళ్లీ తమ యాత్రను సాగిస్తున్నారు. మరో రెండు రోజుల్లో వేములవాడ, కొండగట్టు చేరుకుంటామని వివరించారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

ఓదెల, ఏప్రిల్ 18: ప్రస్తుతం ఎండల తీవ్రతగా ఎక్కువగా ఉన్నందున గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈఓ నరేందర్ సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, ఎంపీవో, ఆర్‌డబ్ల్యూఎస్, మండల పరిషత్ సిబ్బందితో కలిసి తాగునీటి పై సమీక్ష జరిపారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు రద్దీగా ఉండే మార్కెట్, బస్టాండ్, వారసంతలు, కార్యాలయాల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాలల్లోని సమస్యలను గుర్తించి ప్రతిపాదనలు పంపాలని కోరారు. సమావేశంలో ఎంపీడీఓ తిరుపతి, ఎంపీవో భాస్కర్, సూపరింటెండెంట్ శ్రీధర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ స్రవంతి పాల్గొన్నారు.

కళాభవన్ నిర్మాణం పూర్తి చేయిస్తా

కోల్‌సిటీ, ఏప్రిల్ 1: రామగుండంలో అద్భుతమైన కళాభవన్‌ను ఏడాదిలో నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ అన్నారు. గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య, కార్యదర్శి నాగుల శ్రీనివాస్, గద్దల శశిభూషణ్, వెంకటేశ్వర రావు గురువారం కళ్యాణ్‌నగర్‌లో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. 30 ఏళ్లుగా ఇక్కడ కళాభవన్ కలగానే మిగిలిపోయిందనీ, కళాకారుల విజ్ఞప్తి మేరకు 28వ డివిజన్ హనుమాన్ నగర్ లో 2018లో రూ.4 కోట్లతో అధునాతన వసతులతో కళాభవన్‌ను నిర్మించేందుకు అప్పటి నగర పాలక సంస్థ పాలక వర్గం తీర్మానం చేసి 2019లో పనులను ప్రారంభిం చిందని గుర్తు చేశారు. ఐతే కాంట్రాక్టర్ దురదృష్టవశాత్తు మృతి చెందడంతో పనులు ఆదిలోనే హంసపాదుగా నిలిచిపోయాయని తెలిపారు. అప్పటి నుంచి ఆగిపోయిన కళాభవన్ నిర్మాణంను తిరిగి చేపట్టాలని కోరగా, స్పందిం చిన ఆయన ఏడాది లోపు అద్భుతమైన కళాభవన్‌ను నిర్మించి అందుబాటులోకి తీసుకవస్తానని హామీ ఇచాడు. ఇందుకు కృతజ్ఞతగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.

సామాజిక శక్తులుఐక్యం కావాలి

కోల్‌సిటీ, ఏప్రిల్ 18: బీజేపీ పాలనను అంతమొందించేందుకు సామాజిక శక్తులు ఐక్యం కావాలని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ అన్నారు. గోదావరిఖని గంగానగర్‌లో గురువారం జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికలు – సామాజిక శక్తుల కర్తవ్యం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మతోన్మాద శక్తుల్ని అధికారానికి దూరం చేసి రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే ప్రజాస్వామిక వాదుల కర్తవ్యమన్నారు. సమావేశంలో నాయకులు రాజారత్నం, మద్దెల దినేశ్, రమేశ్ కుమార్, గౌస్, రాజయ్య, ఆసాల రమ, శనిగరపు చంద్రశేఖర్, మొగిలి,లక్ష్మణ్, రవికుమార్, చంద్రశేఖర్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు చెల్లించాలి

జ్యోతినగర్, ఏప్రిల్ 18: ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్టులో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు గుజ్జుల సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఎన్టీపీసీలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఆయన మాట్లా డారు. ఎన్టీపీసీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు జీవో ప్రకా రం వేతనాలు చెల్లించకుండా 12గంటల పాటు పనులు చేపడుతూ కార్మికులను శ్రమదోపిడీకి గురిచేస్తున్న కంపెనీలపై చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రాజెక్టులో టెండర్ పూర్తితో కొత్తగా వచ్చిన కాంట్రాక్టర్ పాత కార్మికులను పక్కనబెట్టి కొత్తగా కార్మికులను పనులకు తీసుకొని డబ్బులు దండుకుంటున్నట్లు తెలిపారు. దీనిపై ఐఎఫ్‌టీయూ కార్మికుల పక్షాన పోరాటాలు చేపడుతుందన్నారు. ఇక్కడ ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఆడెపు శంకర్, గుమ్మడి వెంకన్న, గుడూరు వైకుంఠం, మార్త రాములు, గొల్లపల్లి చంద్రన్న, టీ శంకర్, రాయమల్లు, లచ్చయ్య, భూమయ్య, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
CHANGE OF NAME
★ Bojja Gattu Jyothi, D/o Kudukala Kishtaiah @ Kuduka Kishtaiah, W/o. Bojja Gattu Mohan H.No. 3-37, Ashireddypally, Chandurthy, Rajanna Sircilla. my Name and husband Name as changed as Gattu Jyothi W/o Gattu Mohan.
NTK-311280

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

జ్యోతినగర్(రామగుండం), ఏప్రిల్ 18: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం రామగుండం కుందనపల్లిలోని పేపరు ప్లేట్స్‌కు చెందిన హనుమాన్ ఇండస్ట్రీస్‌లో గోదావరిఖని ఫైర్‌స్టేషన్ ఆధ్వర్యంలో అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. చెత్తతో కృత్రిమంగా మంటలు వ్యాపించినప్పుడు ఎలా నివారించాలో కార్మికులకు అవగాహన కల్పించారు. అలాగే ద్రవ పదార్థాలైన కిరోసిన్, పెట్రోల్, వంటనూనెతో మంటలు జరిగినప్పుడు నివారణ చర్యలను డెమోగా ప్రదర్శనతో చేసి చూపించారు. ఇక్కడ ఫైర్‌స్టేషన్ ఆఫీసర్ ఆర్ సత్యనారాయణ, సిబ్బంది ఏ రాజు, ఆర్ శ్రీకాంత్, శ్రీనివాస్, నాగేంద్ర, హనుమాన్ ఇండస్ట్రీస్ యాజమాన్యం, కార్మికులు ఉన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

పెద్దపల్లిటౌన్, ఏప్రిల్ 18: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం పెద్దపల్లి పట్టణంలోని పలు పెట్రోల్‌బంకులో పెద్దపల్లి అగ్నిమాపక అధికారి డీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పెట్రోల్ బంకులో ఫైర్ జరిగినప్పుడు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. సిబ్బంది ఫైర్ పరికరాల వినియోగాన్ని వివరించారు. ఇక్కడ లీడింగ్ ఫైర్‌మేన్ మహేందర్‌రెడ్డి, ఆపరేటర్ జీ శ్రీనివాస్, సిబ్బంది శ్రావణ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, ఎండీ అజ్జు, ఫిలింగ్ స్టేషన్‌ల సిబ్బంది ఉన్నారు.

రోడ్డు విస్తరణపై కార్పొరేటర్ హర్షం

జ్యోతినగర్(రామగుండం), ఏప్రిల్ 18: రామగుండం 20వ డివిజన్ మల్యాలపల్లిలో ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్న తారురోడ్డును 3.75 మీటర్ల వెడల్పుతో విస్తరించడం పట్ల డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఇదివరకు సంబంధిత రోడ్డు గుత్తెదారుడు 3.75మీటర్ల వెడల్పుకు గాను కేవలం 3మీటర్ల వెడల్పుతో నిర్మాణ పనులు చేపట్టగా పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ నిర్మాణ పనులను వ్యతిరేఖించి ఎన్టీపీసీ అధికారులకు ఫిర్యాదు చేశా రు. దీంతో ఎన్టీపీసీ స్పందించడంతో గురువారం రోడ్డు విస్తరణ పనులు చేపట్టగా, పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఎన్టీపీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

దీక్షకు బీఆర్ఎస్ నాయకుల సంఘీభావం

నినాదాలు చేస్తున్న నాయకులు

సుల్తానాబాద్ రూరల్,ఏప్రిల్ 18: గట్టెపల్లి గ్రామ మానేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపటిన దీక్షకు బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష మద్దతు తెలిపారు. గట్టెపల్లి మానేరు వాగులోని ఇసుక రీచ్ వద్ద గ్రామ మానేరు పరిరక్షణ సమితి, గ్రామస్తులు, యువకులు ఇసుక రీచ్‌ను తొలగించాలని దీక్ష చేపట్టారు. దీక్ష శిబిరాన్ని బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష గురువారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఎంపీటీసీ శ్రీలం శంకర్, నాయకులు దామోదార్‌రావు, గుర్రం శ్రీనివాస్‌గౌడ్, రాజమౌళి, కనుకయ్య, రాజరాం, సాయిరామ్ పటేల్, భూమేశ్, అరుణ, కుమార్,హరికృష్ణ, గ్రామస్తులు ఉన్నారు.

వేసవి జాగ్రత్తలపై అవగాహన

గోదావరిఖని, ఏప్రిల్ 18: డీవైసీఎంవో కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో గురువారం జీడీకే సీహెచ్‌పీలో వేసవి కాలం జాగ్రత్తలపై ఆరోగ్య అధికారి డా.ఎన్.సుమన్ అవగాహన కల్పించారు. ఎండకాలంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బ లక్షణాలు, ప్రథమ చికిత్స గురించి వివరించారు. మజ్జిగ, నిమ్మరసం, ఓఆర్ఎస్ వంటి ద్రవాలు సేవించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఓడీ శ్రీనివాస్, ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ బండి మల్లేశ్, ఇతర అధికారులు ఉన్నారు.

చేయి చేయి కలిపి... పేదింటి యువతి పెళ్లి చేసి

కోల్‌సిటీ, ఏప్రిల్ 18: చేయి చేయి కలిపారు...ఓ పేదింటి ఆడబిడ్డకు పెళ్లి చేశారు. మానవత్వాన్ని బతికించి అందరిలో స్ఫూర్తి నింపారు. గోదావరిఖని గాంధీనగర్‌కు చెందిన యువతి పులి శైలజకు గురువారం వివాహం నిశ్చయమైంది. కాగా, శైలజ తండ్రి గతంలోనే చనిపోగా, తల్లి అక్కడఇక్కడ పని చేస్తూ ఇంటి బాధ్యతలు భుజాన వేసుకుంది. ఈ క్రమంలో శైలజ కుటుంబ పరిస్థితి తెలుసుకొని ఓ యువకుడు ఏలాంటి కట్నకానుకలు ఆశించకుండానే పెళ్లికి ఒప్పుకున్నాడు. వివాహ ఖర్చులు భారంగా ఉన్న విషయం తెలుసుకొని పలువురు తామున్నామంటూ ముందుకు వచ్చారు. గురువారం శైలజ వివాహాన్ని అన్నిలాంఛనాలతో జరిపించి అత్తారింటికి పంపించారు. ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విరాళాలుగా సేకరించిన రూ.84,866లు నవ దంపతులకు అందించి గొప్ప మనసు చాటుకున్నారు. ఇక్కడ సీతారామ సేవా సమితి సభ్యులు గోలివాడ చంద్రకళ, కట్కూరి శాంతి, కంది సుజాత, బిల్లా శ